
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం 6 డిసెంబర్ 2024



## కామ్రేడ్ ఊట్ల సాంబయ్య వర్ధంతి



# సాగు రుణం ఎట్లా?



- పాత రుణాలు తీరలేదు.. కొత్త రుణాలు అందలేదు
- కాంగ్రెస్ నమ్మించి మోసం చేయడంతో పాలుపోని స్థితిలో రైతన్నలు
- చివరి విడత రుణమాఫీ ఉంటుందని అధికారులు దాటవేత
- స్పష్టత కోసం బ్యాంకులు, సొసైటీల చుట్టూ రైతుల చక్కర్లు
- యాసంగి సాగుకు ఇబ్బంది పడుతున్న అన్నదాతలు

**ఖమ్మం**

పంట పొలాలను బీడులుగా పెడితే ఓ తంటా, సరే అని సాగు చేద్దామంటే పెట్టుబడి దొరకక అవస్థలు.. ఇలా యాసంగి సాగుపై అన్నదాతలు రకరకాల ఆలోచనలు చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సగానికి సగంమంది రైతులకు కూడా రుణమాఫీ చేయకపోవడంతో పాత రుణాలు పెండింగ్‌లోనే ఉండగా.. కొత్తగా పంట రుణాలు తీసుకునే పరిస్థితి లేకుండాపోయింది. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలను నమ్మి ఓటేసిన రైతన్నలు నిండా మునిగారు. ఇప్పటికే వానకాలం సీజన్ ముగిసింది. యాసంగి సాగులో చాలామంది రైతులు మక్క, వరి సాగుకు మొగ్గ చూపుతున్నారు. ప్రస్తుతం అక్కడక్కడా వరినారు మళ్లు సైతం పోశారు. అయితే పొలాలను దమ్ము చేసుకుంది మొదలు ఎరువుల కొనుగోళ్లు, పంట పొలాలు దమ్ము చేయడం, కూలీలకు సొమ్ము చెల్లించడం ఇలా ప్రతి పనికి చేతినిండా డబ్బు ఉంటేనే తప్ప ముందుకు సాగలేని పరిస్థితి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వానకాలం, యాసంగికి సంబంధించిన రైతు భరోసా(పంటల పెట్టుబడి సాయం) అందలేదు. రుణమాఫీ కాని వారికి కొత్తగా బ్యాంకర్లు పంట రుణాలు ఇవ్వడం లేదు.. ఫలితంగా సాగే ప్రశ్నార్థకంగా మారింది. ఈ వానకాలం సీజన్‌లో అతివృష్టి కారణంగా పంటలు నష్టపోయిన రైతులు యాసంగిలోనైనా ఆ లోటు పూడ్చుకునేందుకు సన్నద్ధమయ్యారు. వరుసగా నాలుగు విడతల రుణమాఫీ ప్రక్రియ ముగిసినప్పటికీ వివిధ కారణాల వల్ల రూ.2 లక్షల లోపు పంట రుణాలు తీసుకున్న కొందరు రైతులకు ఈ నాలుగు విడతల్లోనూ మొండిచేయి కనబడింది. అయితే క్షేత్రస్థాయిలో అధికారులు ఎడిట్ ఆప్షన్‌ను - మిగతా3లో

## మధీర లో టెలీ మానస్ అండ్ యాంటీ డ్రగ్స్ కార్యక్రమం





ప్రజా జ్యోతి మధిర

మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ పృథ్వీరాజ్ , డాక్టర్ రామ్మోహన్ నాయక్ విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి టెలి మానస్ గురించి వివరించడం జరిగింది.

## ప్రజా పాలన కాదు.. రాక్షస పాలన

### అక్రమ అరెస్టులతో ప్రశ్నించే వారిని భయపెట్టలేరు

### ఖమ్మం జడ్పీ మాజీ చైర్మన్ కమల్‌రాజు

### ఎర్రుపాలెంలో గురుకుల సందర్శనకు వెళ్లిన బీఆర్ఎస్ నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**ఎర్రుపాలెం**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో చేస్తున్నది ప్రజా పాలన కాదని.. రాక్షస పాలన అని జడ్పీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి లింగాల కమల్‌రాజు మండిపడ్డారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను గురువారం సందర్శించేందుకు - మిగతా3లో



## ప్రజా పాలన కాదు.. రాక్షస పాలన

-మొదటిపేజీ తరువాయి

స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి వెళ్తుండగా.. అధికారుల అనుమతి లేకుండా వెళ్లొద్దని అడ్డుకున్న పోలీసులు కమల్‌రాజుతోపాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, పలువురు నాయకులను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారు మాట్లాడారు. రాష్ట్రంలో 400 ఉన్న గురుకుల పాఠశాలలను వెయ్యికి పెంచిన ఘనత గత కేసీఆర్ ప్రభుత్వానిదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో వాటి పరిస్థితి అధ్వానంగా మారిందని ఆరోపించారు. ఫుడ్ పాయిజన్ తదితర కారణాలతో ఇప్పటివరకు 50 మంది విద్యార్థులు మృతిచెందడం బాధాకరమన్నారు. గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతులపై అధ్యయనం చేయాలనే మాజీ మంత్రి కేటీఆర్ ఆదేశాలతో.. ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ పిలుపులో భాగంగా ఇక్కడికి వస్తే అనుమతి లేదని అడ్డుకోవడం హేయమైన చర్య అన్నారు. రాష్ట్రంలో నిర్బంధ, అక్రమ కేసులతో పాలన అస్తవ్యస్తంగా మారిందన్నారు. డిప్యూటీ సీఎం ఇలాకాలో ప్రతిపక్షాన్ని అణచివేసే కుట్రలో భాగంగానే తమను అడ్డుకున్నారని ఆరోపించారు. గురుకుల విద్యార్థుల సమస్యలతోపాటు అన్ని సమస్యలపై కేసీఆర్ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ తప్పులను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ ప్రజాక్షేత్రంలో ఎండగడుతామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ ఛైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, నాయకులు రామకోటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణారావు, భాస్కర్‌రావు, తిరుపతిరావు, భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, చిన్నబాబు, కిశోర్‌బాబు, పుల్లారెడ్డి, ప్రకాశ్, దేవరకొండ రవి, పవన్, ప్రవీణ్, వెంకటేశ్వర్లు, కృష్ణ, బాలరాజు, ఇస్మాయిల్, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

# సాగు రుణం ఎట్లా?

-మొదటిపేజీ తరువాయి

లైట్ తీసుకున్నారా.. లేదా ప్రభుత్వమే అర్హత ఉన్నా అందరు రైతులకు రుణమాఫీ చేయలేదా.. అన్నది ప్రతి ఒక్కరిలో మెదులుతున్న ప్రశ్న. దీంతో రెండురోజుల నుంచి సదరు రైతులు ఖమ్మం నగరంతోపాటు ఆయా మండల కేంద్రాల్లో ఉన్న సొసైటీలు, బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

**స్పష్టత కోసం అన్నదాతల అగచాట్లు..**

నాల్గో విడత రుణమాఫీ ప్రకటన అనంతరం వరుసగా రెండురోజులు బ్యాంకులకు సెలవులు వచ్చాయి. దీంతో సోమవారం నుంచి ఆయా గ్రామాలకు చెందిన రైతులు నాల్గో విడతలోనైనా తమ పేర్లు వచ్చాయా? తమకు రుణమాఫీ జరిగిందా? అనే విషయాలపై బ్యాంకులు, సొసైటీల వద్ద ఆరా తీస్తున్నారు. నేరుగా వ్యవసాయ శాఖ అధికారులతోపాటు బ్యాంకులు, సొసైటీల్లో బారులు తీరుతున్నారు.

# ఉమ్మడి ఖమ్మంలో దారులు మూసుకుపోయినట్టేనా

**ఖమ్మం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలో గులాబీ పార్టీ ఇంత వరకు గెలవలేదు ..తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జరిగిన మూడు అసెంబ్లీ ఎన్నికలలో కారు పార్టీకి అక్కడ విజయం దక్కలేదు .. అయితే 2014 ఎన్నికల్లో వైసీపీ నుండి గెలిచిన తాటి వెంకటేశ్వర్లు. 2018 ఎన్నికల్లో తెలుగుదేశం నుంచి గెలిచిన మెచ్చా నాగేశ్వరరావులు తర్వాత పార్టీ ఫిరాయించి బీఆర్ఎస్ పార్టీలో చేరి ఆ పార్టీ ఎమ్మెల్యేలుగా కొనసాగారు. పార్టీ పిరాయించిన తాటి వెంకటేశ్వర్లుని 2018లో మెచ్చా నాగేశ్వరరావు ఓడిస్తే.. 2023లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన మెచ్చా నాగేశ్వర రావును ఓటర్లు ఓడించి ఇంటికి పంపించారు.అలాంటి అశ్వారావుపేట నియోజకవర్గంలో ఆ ఇద్దరు మాజీ ఎమ్మెల్యేల మధ్య జరుగుతున్న అంతర్గత పోరు గులాబీ కేడర్‌ని తీవ్ర గందరగోళంలోకి నెడుతోందంట. బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్న తాటి వెంకటేశ్వర్లు ? జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు, మెచ్చా నాగేశ్వరరావులను పద్ధతి మార్చుకోవాలని హెచ్చరిస్తున్నారు ?తాను ఎన్నికల్లో ప్రచారం చేయకుండా ఉంటే గత ఎన్నికల్లో మెచ్చా నాగేశ్వరరావుకు డిపాజిట్లు కూడా వచ్చేవి కావని స్టేట్‌మెంట్లు ఇస్తున్నారు. నాగేశ్వరరావు ఇటీవల నియోజకవర్గంలోని మామిడి తోటలో తనకు సమాచారం లేకుండా రేగా కాంతారావుతో సమావేశం ఏర్పాటు చేయడంపై తాటి వెంకటేశ్వర్లు గుర్రుగా ఉన్నారంట. దానిపై తన మనసులో ఉన్న బాధను ఆయన తన అనుచరుల ముందు ఏకరువు పెడుతున్నారంట.నియోజకవర్గంలో ఇలాంటి తోట రాజకీయాలు మానుకోవాలని తాటి వెంకటేశ్వర్లు మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఘాటుగానే విమర్శించటంతో బీఆర్ఎస్ పార్టీలో ఉన్న వర్గ విభేదాలు రోడ్డున పడ్డట్లైంది. స్థానిక సంస్థల ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో పార్టీని ముందుండి నడిపించాల్సిన ఇద్దరు నాయకులు ఇలా ఇంచార్జ్ పదవి కోసం ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తూ పార్టీ పరువును కాస్త బజారు కీడుస్తూన్నారంటూ కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు.వాస్తవానికి గత ఎన్నికల్లో ఓడినప్పటి నుంచి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు తనకు తానే పార్టీ ఇంచార్జ్ అని సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారు. ఇదే తాజాగా ఇద్దరు మాజీ ఎమ్మెల్యేల మధ్య చిచ్చుకు కారణంగా మారిందనే టాక్ వినిపిస్తోంది. ఒకరినొకరు విమర్శించుకుంటూ పార్టీ పరువును బజారుకిడిస్తున్నారనే వాదనలు బలంగానే వినిపిస్తున్నాయి. అశ్వారావుపేట నియోజకవర్గంలో వాస్తవానికి ఈ ఇద్దరి నేతల మధ్య వైరం ఈ నాటిది కాదు. తెలంగాణ ఏర్పడిన తర్వాత జరిగిన ఎన్నికల్లో వైసీపీ నుండి తాటి వెంకటేశ్వర్లు. తెలుగుదేశం పార్టీ




నుండి మెచ్చా నాగేశ్వరావు పోటీ చేయగా తాటి వెంకటేశ్వర్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు.గెలిచిన ఆరు నెలల్లోనే తాటి వెంకటేశ్వర్లు అధికారం చేపట్టిన గులాబీ పార్టీలో చేరిపోయారు. 2018 ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తాటి వెంకటేశ్వర్లు పోటీ చేస్తే.. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మెచ్చా నాగేశ్వరావు పోటీచేసి విజయం సాధించారు. అయితే మెచ్చా నాగేశ్వరరావు కూడా మారిన రాజకీయ పరిణామాలతో బీఆర్ఎస్ పార్టీలో చేరిపోయారు. అప్పటినుండి ఇద్దరూ మాజీ ఎమ్మెల్యేలు ఒకే పార్టీలో కొనసాగుతూ ఉన్నప్పటికీ అంతర్గతంగా వైరం కొనసాగుతూనే ఉంది.రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఘోర ఓటమి తర్వాత ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గులాబీ పార్టీ ఇన్చార్జిలుగా ఎవరిని నియమించలేదు. కొత్తగూడెం జిల్లా పార్టీ అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అశ్వారావుపేట ఇన్చార్జ్‌గా ఎవరినీ నియమించలేదని పదపదే ప్రకటిస్తున్నారు . అయితే మెచ్చా నాగేశ్వరావు మాత్రం తానే ఇన్చార్జి అంటూ పార్టీ కార్యక్రమాలు చేస్తుండటం వాటికి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు మద్దతు ఇస్తుండటం. పార్టీ కార్యక్రమాలపై సమాచారం ఇవ్వకపోవటం పట్ల తాటి వెంకటేశ్వర్లు ఆగ్రహంతో రగిలిపోతున్నారు.ఇటీవల మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు అధ్యక్షతన రాగా కాంతారావు దమ్మపేట మండలంలో పర్యటించారు..ఈ పర్యటనలో భాగంగా మెచ్చా నాగేశ్వరావుకు చెందిన ఓ కొబ్బరి తోటలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశానికి ఎన్నికల సమయంలో పార్టీలో చేరిన సున్నం నాగమణి, భూక్యా ప్రసాద్, తాటి వెంకటేశ్వర్లు వంటి ముఖ్యనేతలకు సమాచారం అందలేదు..దీనితో ఆగ్రహించిన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు దమ్మపేట మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో మీడియా సమావేశం ఏర్పాటుచేసి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మెచ్చా నాగేశ్వరావుల పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.మెచ్చా నాగేశ్వరావు మామిడి, కొబ్బరి తోట రాజకీయాల మానుకోవాలని , పార్టీలో అందర్నీ కలుపుకుని పోవాలని హితవు పలుకుతూ మాట్లాడారు. ఒక దశలో తాను ఎన్నికల ప్రచారంలో పాల్గొనకపోయుంటే కనీసం బిఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు కూడా దక్కేవి కావన్నారు. అలానే రేగా కాంతారావు రాజకీయాల్లో తనకంటే జూనియర్ అని, తాను బూర్గంపాడు ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో రేగా కాంతారావు పీఈటీ గా పనిచేస్తూ సెల్యూట్ కొట్టేవాడని అన్నారు.. జిల్లా అధ్యక్షుడిగా పనితీరు మార్చుకోకపోతే తనదారి తాను చూసుకుంటాననీ హెచ్చరికలు జారీ చేశారు. తాటి వెంకటేశ్వర్లు విమర్శల పై స్పందించిన రేగా కాంతారావు పార్టీలో ఉండటం ఇష్టం లేనివారే ఇలా మాట్లాడతారని యద్దేవా చేశారు. దాంతో ఇన్‌డైరెక్ట్‌గా తాటి వెంకటేశ్వర్లును పార్టీలో నుంచి పొమ్మని చెప్పినట్లైందన్న ప్రచారం జరుగుతుంది. రేగా కాంతారావు ఇలా స్పందించడానికి అసలు కారణం వేరే వుందంటున్నారు రాజకీయ విశ్లేషకులు.. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఇటీవల కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేస్తుండటంతో ఆయనను అనర్హుడిగా ప్రకటించాలని కోరుతూ బిఆర్ఎస్ కోర్టుకెక్కింది. ఆ స్థానానికి తిరిగి ఉపఎన్నిక వస్తుందేమోనని ఆశలు పెట్టుకున్న రేగా కాంతారావు,, భద్రాచలం నుండి పోటీ చేయాలని భావించారంట..అయితే తాటి వెంకటేశ్వర్లు అశ్వారావుపేట కాదంటే భద్రాచలానికి అయినా ఇన్చార్జిగా నియమించాలని పార్టీ అధిష్టానాన్ని కోరుతుండటంతో.. తన ఉనికికే ప్రమాదం వస్తుందని గ్రహించిన రేగా కాంతారావు ఆయన్ని టార్గెట్ చేస్తున్నారంట.జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ తుడిచిపెట్టుకొని పోవటంతో పార్టీని ముందుకు నడిపే నాథుడే కరువయ్యాడు. ఓ పక్క పార్టీ కార్యక్రమాలు నిర్వహించలేని పరిస్థితి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసేందుకు అభ్యర్థులే కరువయ్యారంటున్నారు. పార్టీలో వున్న అరకొర నేతలు పక్క పార్టీల వైపు చూస్తున్నారు.. ఇలాంటి దయనీయ స్థితిలో ఉన్న పార్టీలో ఆ ముగ్గురి మధ్య నడుస్తున్న మూడుముక్కలాట పార్టీ వర్గాలకు అంతుపట్టకుండా తయారవుతుందంట.

## కులాంతర వివాహాలకు రక్షణ చట్టం కలిపించాలి

**-ఐద్వా పెనుబల్లి మండల కార్యదర్శి: మిట్టపల్లి నాగమణి**




**పెనుబల్లి, డిసెంబర్05, (ప్రజాజ్యోతి):**

పెనుబల్లి మండలంలో గురువారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో పెనుబల్లి మండల ఐద్వా మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి అధ్యక్షతన ఇటీవల కాలంలో కులాంతర వివాహం చేసుకున్న పోలీస్ కానిస్టేబుల్ నాగమణి హత్యకు కారకుడైన, యువకుడిని కఠినంగా శిక్షించాలని నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐద్వా పెనుబల్లి మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి మాట్లాడుతూ పోలీస్ కానిస్టేబుల్ నాగమణి పై హత్యకు పాల్పడిన హంతకుడ్ని వెంటనే శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయప్రోలు గ్రామానికి చెందిన కానిస్టేబుల్ కొంగరి నాగమణిని గత నెల 10వ తేదీన దళిత యువకుడైన శ్రీకాంత్ వివాహం చేసుకున్నాడని, నాగమణి సోదరుడు తన చెల్లి అయిన నాగమణిని అతి కిరాతకంగా నడిరోడ్డుపై హత్య చేశాడని, మనం బతికున్నది ఎక్కడ సభ్య సమాజం, తలదించుకునే విధంగా ఉందని, ఇటువంటి ఘటనలను పునరావతం కాకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, కులాంతర వివాహాలకు రక్షణ చట్టం చేయాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను, ప్రభుత్వాలు పోలీసులు కాపాడాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాదాసు నాగేశ్వరి, గోళ్ళ పద్మప్రియ, పిట్టల లక్ష్మి, నల్లబోతుల భారతి, సరస్వతి, చిలక, రమణ, తదితరులు పాల్గొని నిరసన తెలియజేశారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన

**-మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**రఘునాథపాలెం ప్రజా జ్యోతి**

రఘునాథపాలెం మండలం పంగిడి గ్రామంలోనీ మాజీ సర్పంచ్ షేక్ రాజబలి, తండ్రి అయిన షేక్ బాబు మియ 90 సంవత్సరాలు ఇటీవల అనారోగ్య కారణంతో మరణించారు. ఇది తెలుసుకున్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, ఆక్కడ చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు మృతుని కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. భవిష్యత్తులో ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అని అన్నారు .ఈ కార్యక్రమంలో రెండవ డివిజన్ కార్పొరేటర్ మల్లీ వెంకటేశ్వర్లు ,యువజన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా వైస్ ప్రెసిడెంట్ బానోత్ కోటేష్ నాయక్, రఘునాథపాలెం మండలం ప్రెసిడెంట్ భూక్యా చిన్నయ్య నాయక్, మాలోత్ రాము, మంగీలాల్ ,ఉపేందర్ ,భీమ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో రైతు మృతి.

**కారేపల్లి, డిసెంబర్ 5 ప్రజా జ్యోతి:**



వ్యవసాయ భూమిలో కరెంటు మోటార్ వేస్తూ కరెంట్ షాక్ తగిలి రైతు మృతి చెందిన ఘటన సింగరేణి మండలంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తుల కథనం ప్రకారం.. మండల పరిధిలోని పాత కమలాపురం గ్రామపంచాయతీలోని బోటి తండా నివాసి కొర్ర లాలు (65) గురువారం ఉదయం తన చేను వద్ద గల కరెంటు మోటార్ వేస్తూ ఉండగా కరెంట్ షాక్ తగిలి, మోటార్ కింద ఉన్న బావిలో పడిపోవడంతో, అక్కడికక్కడే మృతి చెందాడని గ్రామస్తులు తెలిపారు. మృతుడికి భార్య అచ్చమ్మ ఉంది. కొర్ర లాలుకు సంతానం లేకపోవడంతో, చనిపోయిన వ్యవసాయ భూమి గార్ల మండలంలో ఉండడంతో అతని సోదరుడు కొర్ర శంకర్ కుమారుడు కొర్ర నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు గార్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

# ఖమ్మం,వైస్ ప్రెసిడెంట్, (యూత్ కాంగ్రెస్)గా విజయం సాధించిన బానోత్ కోటేష్ నాయక్

**- యూత్ కాంగ్రెస్ రఘునాథపాలెం మండల అధ్యక్షులు గా భూక్య చిన్నయ్య నాయక్**

**రఘునాథపాలెం ప్రజా జ్యోతి**





ఖమ్మం జిల్లాలో వెలువడిన యువజన కాంగ్రెస్ఎన్నికల ఫలితాలు బుధవారం విడుదల అయ్యాయి. గతంలో మాదిరిగా ఈసారి ఆన్లైన్ వేదికగా ఎన్నికలు నిర్వహించారు. మండల, పట్టణ, అసెంబ్లీ నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో యువజన కాంగ్రెస్ సంబంధించిన వెబ్సైట్, గెలుపొందిన యూత్ కాంగ్రెస్ అంతర్గత ఎన్నికల ఫలితాలలో 354 ఓట్ల భారీ మెజార్టీతో బానోత్ కోటేష్ నాయక్ ఖమ్మం వైస్ ప్రెసిడెంట్ (యూత్ కాంగ్రెస్) గా ఎన్నికయ్యారు. యూత్ కాంగ్రెస్ అంతర్గత ఎన్నికల ఫలితాలలో 537 ఓట్ల భారీ మెజార్టీతో భూక్యా చిన్నయ్య నాయక్ రఘునాథపాలెం మండల అధ్యక్షునిగా (యూత్ కాంగ్రెస్) ఎన్నికయ్యారు ఈ సందర్భంగా కోటేష్ నాయక్ మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నాకు ఇదో పెద్ద అవకాశం అని అన్నారు నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకుంటూ యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తా అని అన్నారు. ఈ సందర్భంగా మండల నాయకులు పలువురు ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మధీర లో టెలీ మానస్ అండ్ యాంటీ డ్రగ్స్ కార్యక్రమం

**ప్రజా జ్యోతి మధిర**





మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ పృథ్వీరాజ్ , డాక్టర్ రామ్మోహన్ నాయక్ విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి టెలి మానస్ గురించి వివరించడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులు మానసిక ఒత్తిడి, పరీక్షల్లో ఫెయిల్ అవ్వటం, మరికొందరు తాగుడు మానలేక పోవటం, ఇతర మానసిక సమస్యలు నుండి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. విద్యార్థులు డ్రగ్స్ కు అలవాటు పడకుండా తగు జాగ్రత్తలు తల్లిదండ్రులు ,లెక్చరర్స్ వారికి బోధించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపల్ ఆర్ .లత , ఎన్ ఎస్ ఎస్ పి ఓ బి తౌరియా, లైబ్రరియన్ కె . గురువయ్య మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# కామ్రేడ్ ఊట్ల సాంబయ్య వర్ధంతి

**-వర్ధంతికి హాజరైన సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంత రావు**

**ప్రజా జ్యోతి అర్సి మదిర**



సాంబయ్య గారి నిబద్ధతగల కమ్యూనిస్టుగా,ఆదర్శ ప్రజా ప్రతినిధిగా ప్రజా మననలు పొందిన సిపిఐ సీనియర్ నాయకులు ఊట్ల సాంబయ్యను మడుపల్లి గ్రామం మరువబోదని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు కొనియాడారు.మడుపల్లి గ్రామంలో సిపిఐ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఊట్ల సాంబయ్య 11వ వర్ధంతి సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.మధిర తాలూకాలో మడుపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఊట్ల సాంబయ్య చేసిన కృషి ఎనలేనిది అన్నారు.తాను విద్యార్థి సంఘ నాయకుడిగా పనిచేస్తున్న కాలం నుండి సాంబయ్యతో పరిచయం ఏర్పడిందని తర్వాత కాలంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గా చేస్తున్న సమయంలో కూడా ఏనాడు తన గురించి ఏ పని కోసం రాలేదన్నారు.అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కై పరితపించేవాడు అన్నారు.తెలంగాణ సాయుధరైతాంగంలో పని చేసిన వయసు రిత్యా పెద్దవాడైన చిన్న వాళ్లతో కూడా కలిసిపోయి పార్టీ నిర్మాణంలో ముందుకు సాగాడన్నారు.సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ మధిర తాలూకాలో సిపిఐ పార్టీని నిర్మించడంలో ఊట్ల సాంబయ్య కీలకపాత్ర పోషించాడన్నారు.ప్రజల కోసం పనిచేసిన నాయకులని ప్రజల ఎల్లప్పుడు గుర్తుంచుకుంటారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఖమ్మం జిల్లా సమితి సభ్యులు తోట రామాంజనేయులు, బెజవాడ రవిబాబు, మధిర మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, జిల్లా సమితి సభ్యులు పెరుమల్లపల్లి ప్రకాశరావు, ఎంఏ రహీం, మడుపల్లి గ్రామ శాఖ కార్యదర్శి చిలువేరు శ్రీనివాసరావు, మండల నాయకులు పంగా శేషగిరిరావు, నగకృష్ణ చారి,అన్నవరపు సత్యనారాయణ , ఉట్ల కామేశ్వరరావు,ఊట్ల మరుంధతి,తదితరులు పాల్గొన్నారు.

# ఝాంకీ జీవితం అందరికీ ఆదర్శం

**కారేపల్లి, డిసెంబర్ 5, ప్రజా జ్యోతి:**



గిరిజనులు వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై కూలి రేటు పెంపుకై పోరాడిన కూలి మేస్త్రి మాళోత్ ఝాంకీ జీవితం మన అందరికీ ఆదర్శమని తెలంగాణ గిరిజన సంఘం (టీజీఎస్) మండల అధ్యక్షులు అజ్మీర శోభన్ బాబు కొనియాడారు. సింగరేణి మండలం బొక్కల తండాలో గురువారం ఝాంకీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం శోభన్ బాబు మాట్లాడుతూ కమ్యూనిస్టు కుటుంబంగా పేదలు, గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతున్న తన పుత్రుడు మాళోత్ రూప్లాకు అన్ని విధాల సహకారం అందించి, జీవితాంతం పోరాట సిద్ధాంతానికి కట్టుబడి ఉండటం మామూలు విషయం కాదని, పేదల పట్ల ఆమెకు ఉన్న నిబద్ధతకు నిదర్శనమని, నేటి రాజకీయ నాయకులు ఆమె నుంచి ఎంతో నేర్చుకోవాలని పేర్కొన్నారు. మాళోత్ ఝాంకి ఆశయ సాధన కోసం గిరిజన సంఘం పోరాడుతుందని, రిజర్వేషన్లు ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు పోరాడటమే మాళోత్ ఝాంకీకి మనం ఇచ్చే నిజమైన నివాళి అని శోభన్ బాబు పేర్కొన్నారు. నివాళులర్పించిన వారిలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జ రామారావు,సిఐటియు మండల కన్వీనర్ కే.నరేంద్ర, భూక్య రమేష్,మాళోత్ బాలు, మాళోత్ బావ్ సింగ్, శంకర్, బానోత్ శ్రీను, మాళోత్ బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కళావతి బాయి





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

గురువారం తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామాత్యులు దామోదర రాజనరసింహ పుట్టినరోజు సందర్భంగా స్థానిక వి. వి పాలెం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నందు మొక్కను నాటి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి. ఈ కార్యక్రమం లో పి ఓ (CHI)డాక్టర్ చందునాయక్,డాక్టర్ మౌనిక డీపీఓ (NHM) ఎం దుర్గ సిహెచ్ఓ రామాదేవి,ఎంపీ హెచ్ ఎస్ టీ. శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు

# కల్లూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఆళ్లకుంట

## -అభినందించిన ఎమ్మెల్యే రాఘమయి




**కల్లూరు డిసెంబర్ 05(ప్రజా జ్యోతి):**



ఇటీవల నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కల్లూరు మండల యువజన నాయకులు అత్యధిక మెజార్టీతో గెలుపొందడం జరిగింది. ఈ సందర్భంగా సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్,కల్లూరు,విఎం బంజర ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి,నల్లగట్ల కిషోర్ పాల్గొన్నారు.

# సత్తుపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా పరిమి భరత్

**కల్లూరు డిసెంబర్ 05(ప్రజా జ్యోతి):**



మండల పరిధిలోని పేరువంచ గ్రామానికి చెందిన పరిమి భరత్ కాంగ్రెస్ పార్టీకి మండల నాయకుల్లో ఒకరై సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాఘమయి దయానంద్,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ ముఖ్య అనుచరులు గా ఉంటూ వారి అడుగుజాడల్లో నడుస్తూ నియోజకవర్గంలో సమాజసేవ చేస్తూ యువకులు అందరికి స్ఫూర్తిగా నిలుస్తూ కాంగ్రెస్ పార్టీకీ ఎనలేని సేవ చేసినా భరత్ గురువారం నియోజకవర్గ స్థాయిలో పదవిని స్వీకరించటంపై నియోజకవర్గ ప్రజలు,నాయకులు , కార్యకర్తల్లో పేరువంచ గ్రామ ప్రజలు,భగత్ సింగ్ యూత్ హర్షం వ్యక్తం చేశారు.సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్,ఏఎంసి చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి,నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు,కల్లూరు మండల నాయకులు,పేరువంచ గ్రామ ప్రజలు,కార్యకర్తలు పరిమి భరత్ కి శు భాకాంక్షలు తెలియచేసారు.

# పేరుపల్లిలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలి



**కారేపల్లి, డిసెంబర్ 5,ప్రజా జ్యోతి :**

సింగరేణి మండల పరిధిలోని పేరుపల్లి గ్రామంలో గ్రామస్తుల సౌకర్యార్థం కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని మండల టిడిపి బీసీ సెల్ నాయకుడు వేములూరి కోటా చారి అన్నారు. గురువారం పేరుపల్లిలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో కమ్యూనిటీ హాల్ ఆవశ్యకత ఉందన్నారు. గ్రామంలో చిన్న చిన్న కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు పేద ప్రజలకు అనువుగా ఉండేందుకు సుమారు 500 నుంచి 1000 మంది కూర్చునే విధంగా నిర్మించాలని అన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని ఇప్పటికే ఇటీవల కాలంలో గ్రామ పర్యటనకు వచ్చిన వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ కు వినతిపత్రం అందజేశామన్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు సాధ్యసాద్యాలు పరిశీలించాలని ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. త్వరగా కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టి గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని ఎమ్మెల్యేని కోరారు.

# ఘనంగా అయ్యప్ప సంకీర్తన



**కారేపల్లి,డిసెంబర్ 5, ప్రజా జ్యోతి:**

సింగరేణి మండల పరిధిలోని భాగ్యనగర్ తండాలో బుధవారం రాత్రి అయ్యప్పస్వాముల మహా నగర సంకీర్తన ఘనంగా నిర్వహించారు. బొడ్రాస్ కుంట శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలోబానోత్ హరిదాసు గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు,ఆంజనేయ స్వాముల మహానగర సంకీర్తన పురవీధుల్లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ నగర సంకీర్తనలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని,అయ్యప్ప-ఆంజనేయ స్వాములను భక్తిశ్రద్ధలతో కొలిచారు. ఈ కార్యక్రమంలో భూక్యా కిషన్, గూగులోత్ జిత్త నాయక్,గుగులోత్ కుణ్య గురుస్వామి,గుగులోత్ కుమార్,గుగులోత్ నగేష్ , గుగులోత్ దళ్ సింగ్,హాలోత్ రవితేజ,సపవట్ రవికుమార్,భూక్యా బాలు,ధరావత్ రమేష్,తదితర అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# ముద్దునూరులో ప్రపంచ నేల దినోత్సవం



**తల్లాడ, డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి న్యూస్):**

ప్రపంచ నేల దినోత్సవంలో భాగంగా ఎఫ్ఎంసి కంపెనీ సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం తల్లాడ మండలం ముద్దునూరు గ్రామంలో జడ్పిఎస్ పాఠశాల నందు రైతులు, ఉపాధ్యాయులు,విద్యార్థులచే మొక్కలు నాటే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎఫ్ఎంసి టేడిటర్ మేనేజర్ సురేన్ మాట్లాడుతూ నేల ఆరోగ్యాన్ని ఎఫ్ఎంసి ఉత్పత్తులను ఉపయోగించి మట్టిని సమర్ధవంతంగా నిర్వహించడంలో ఆచరణాత్మక చిట్కాలు. నేలను కొలవడం పర్యవేక్షించడం మరియు అవగాహన కల్పించడం లో మాకు సహకరించిన రైతులకు ఈ సందర్భంగా అందరూ ఆరోగ్యకరమైన నెలను పచ్చని పకృతి కొరకు కలిసి పని చేద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎంసి సిబ్బంది బాబు,బి.నరేష్,ఆర్.సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# మధిర పట్టణ పరిధిలోని క్రీడాకారుల పోటీలు

మధిర ప్రజా జ్యోతి

సీఎం కప్ 2024 సందర్భంగా మధిర పట్టణ స్థాయిలో కబడ్డీ, కోకో వాలీబాల్, ఫుట్ బాల్, యోగ మరియు అథ్లెటిక్స్ క్రీడలలో పోటీలను నిర్వహించడం జరుగుతుంది. కబడ్డీ, కోకో, ఫుట్ బాల్ క్రీడలకు వయోపరిమితి లేదు ఏ వయస్సు వారైనను పాల్గొనవచ్చు. వాలీబాల్ క్రీడకు 18 సంవత్సరాలలోపు క్రీడాకారులు మాత్రమే పాల్గొనాలి, అథ్లెటిక్స్ క్రీడలలో 14 సంవత్సరాలలోపు వారికి, 20 సంవత్సరాలలోపు వారికి, 20 సంవత్సరాల పైబడిన వారికి వేరువేరుగా పోటీలు నిర్వహించబడును, యోగా క్రీడల నందు కూడా వేరువేరు వయస్సు గ్రూపులకు పోటీలు నిర్వహించబడును. మధిర పట్టణ స్థాయి క్రీడలలో పాల్గొనే క్రీడాకారులు మధిర మున్సిపల్ ఆఫీస్ నందు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. రిజిస్ట్రేషన్ కొరకు ఒక పాస్ ఫోటో, ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్ తీసుకుని రాగలరు, డిసెంబర్ 7వ తారీకు లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోగలరు.

# గెలిపించిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు ధన్యవాదాలు



-తల్లాడ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా బ్రహ్మారెడ్డి..

తల్లాడ, డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి న్యూస్):

తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన పొట్టేటి బ్రహ్మారెడ్డి గెలుపొందారు. ఇటీవల జరిగిన సత్తుపల్లి అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థి మట్టా రాగమయి దయానంద్ గెలుపులో ఆయన కీలక భూమిక పోషించారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో తల్లాడ మేజర్ పంచాయతీ సర్పంచ్ గా ఆయన సతీమణి సంధ్యారాణిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీకి నమ్మకస్తుడిగా ఉండటంతో ఎమ్మెల్యే దంపతులు మరోసారి ఆయనకు అవకాశం ఇవ్వటంతో ఎన్నికల్లో గెలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీ బలోపేతం కోసం, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. తనను గెలిపించిన ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# పాలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఐతగాని. ప్రభాకర్

పాలేరు డిసెంబర్ 05 ప్రజా జ్యోతి



ఆగస్ట్ – సెప్టెంబర్ నెలలో జరిగిన ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కూసుమంచి మండలం జీళ్ళచెర్వు గ్రామానికి చెందిన ఐతగాని. ప్రభాకర్ అత్యధిక మెజారిటీతో విజయం సాధించాడు. తన విజయానికి మద్దతు తెలిపి గెలుపుకు సహకరించిన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి. పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన విజయంలో కీలకపాత్ర పోషించిన జిల్లా నాయకులు, మండల నాయకులకు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శిలు, వివిధ అనుబంధ సంఘ నాయకులు కార్యకర్తలు, యూత్ అభిమానులు సహకారం మరువలేనిదని అన్నారు. రానున్న రోజుల్లో పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో పాలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కు , కార్యకర్తలకు, యూత్ అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎంఈఓ కు సమ్మె నోటీసు అందజేత

కారేపల్లి, డిసెంబర్ 5,ప్రజా జ్యోతి :



తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం సమ్మె నోటీసులు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కారేపల్లి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి ఝాన్సీ సౌజన్య గురువారం సింగరేణి మండల విద్యాశాఖ అధికారిడి. జయరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ సౌజన్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఇప్పటికే అనేకసార్లు ప్రభుత్వానికి విన్నవించామన్నారు. గతంలో మేము సమ్మె చేస్తున్న సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధర్నా ప్రదేశానికి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే టీ తాగే సమయంలో సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్రై చేసి, ఇతర సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని, నేటికి ఆ హామీ అలాగే మిగిలిపోయిందన్నారు. ఈనెల 6, 7 తేదీలలో రిలే నిరాహార దీక్ష చేపడతామని, 10వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేపడతామని తెలిపారు. ఇప్పటికైనా సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, తమ న్యాయమైన ఇతర సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీలత, రమ, స్వాతి, కవిత, తిరుపతమ్మ, విజయ, మండల విద్యా వనరుల శాఖ సిబ్బంది మోతిలాల్, ప్రమీల, కమల తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా ప్రపంచ వృత్తిగా దినోత్సవ వేడుకలు







-మండల వ్యవసాయ శాఖ అధికారి రామదుగు. వాణి

పాలేరు డిసెంబర్05 ప్రజా జ్యోతి

కూసుమంచి మండలంలోని కూసుమంచి, జీళ్ళచెరువు ,గట్టుసింగారం, నాయకన్ గూడెం, చేగొమ్మ మరియు జుజ్జులరావుపేట క్లస్టర్లలోని రైతు వేదికలలో ప్రపంచం వృత్తిగా దినోత్సవం సందర్భంగా రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి రామదుగు వాణి జీళ్ళచెరువు కూసుమంచి రైతు వేదికలలో హాజరయ్యారు. మిగతా రైతు వేదికలలో వ్యవసాయ విస్తరణ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేల కలుషితం కాకుండా భవిష్యత్తు తరాలకు సుస్థిరమైన, స్థిరమైన సజీవ వనరుగా నేలను అందించడం మన బాధ్యత అని,నేల కలుషితం కాకుండా సహజ సూక్ష్మజీవుల పరిరక్షణ కోసం, నేల జీవ శక్తిని కొనసాగించాలనీ,విపరీతమైన రసాయన ఎరువులు, పురుగు మందులు వాడడం వలన నేల స్వభావం దెబ్బతింటుందని తెలియజేశారు. మన నేలల్లో సేంద్రియ కర్బనం తక్కువగా ఉందనీ, దీనిని సరిచేయడానికి పచ్చిరొట్ట ( జీలుగ, జనుము మరియు పిల్లిపెసర) ఎరువులు వాడాలన్నారు. వేసవి కాలంలో భూమిని వాలుకు అడ్డంగా దున్నుకోవడం వలన భూమి కోతకు గురి కాకుండా ఉంటుంది. సారవంతమైన కర్బన పదర్థాలు కొట్టుకుపోకుండా ఉంటుందని తెలిపారు. అనంతరం మట్టి పరీక్ష ప్రాముఖ్యత, మట్టి నమూనా సేకరించే విధానం గురించి తెలియజేశారు. మట్టి నమూనాలను ఏ విధంగా సేకరించాలో క్షేత్ర ప్రదర్శన ద్వారా చూపించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రవీందర్, ప్రియాంక ,సౌమ్య, సాయిరాం ,వంశీ ,రవికుమార్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత హస్తకళల చైర్మన్ సత్యనారాయణను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు




**తల్లాడ, డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి న్యూస్):**

రాష్ట్ర చేనేత హస్తకళల అభివృద్ధి కమిటీ చైర్మన్ నాయుడు సత్యనారాయణను కాంగ్రెస్ నాయకులు గురువారం రాత్రి సన్మానించారు. సత్తుపల్లి పర్యటన ముగించుకొని తల్లాడకు వచ్చిన ఆయనను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేమిశెట్టి నాగన్న, కేతేపల్లి భాస్కర్ రావు, దగ్గుల రఘుపతి రెడ్డి శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. అనంతరం నూతన వధువు పసుమర్తి సుమలతకు ఆయన అక్షింతలు వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, వ్యాపారవేత్తలు జవ్వాజి నగేష్, అనుమోలు సర్వేశ్వరరావు, నంబూరు నవీన్, జవాజి చిన్న నగేష్, తదితరులు ఉన్నారు.

## పేదరికాన్ని జయించి కొలువు సాధించిన చాపలమడుగు అర్జున్




**-తల్లిదండ్రుల రుణం తీర్చుకోలేనిది..**

**తల్లాడ, డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి న్యూస్):**

తల్లాడ మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన చాపలమడుగు కృష్ణార్జున్ జైలు వార్డెన్ నియమక జరిగింది. 9 నెలలు శిక్షణ పొందరు అనంతరం గురువారం హైదరాబాదు చంచలగూడలో విధుల నిమిత్తం ఉన్నత అధికారుల ప్లేస్మెంట్ వరంగల్ లో ఇచ్చారు. తను అనుకున్న ఉద్యోగాన్ని పొందటానికి సంకల్ప బలంతో కృషిచేసి సాధించారు. గతంలో మూడు దఫాలు ఒక్కొక్క మార్కులు పోయినప్పటికీ, దీక్ష పట్టుదలతో లక్ష్యం నీ చేదించారు. గత 10 సంవత్సరాలు భార్య పిల్లలు పోషిస్తూ సంసారం ద్వారా ఉన్నప్పటికీ జైలు వార్డెన్ ఉద్యోగాన్ని పొందటం గర్వకారమని గ్రామస్తులు కృష్ణార్జున కు అభినందనలు తెలియజేశారు. తల్లిదండ్రులు చాపలమడుగు దేవదనం, తిరుపతమ్మ నిరుపేద కూలీలైనప్పటికీ కొడుకుని చదివించినందుకు ఆశయాన్ని నిలబెట్టినందుకు తల్లిదండ్రులు ఎంతో పుత్రోత్సాహంతో ఉన్నారు. ఈ సందర్భంగా కృష్ణార్జున మాట్లాడుతూ మా అమ్మ నాన్న కష్టానికి ఫలితం సాధించాలని ఆశయంతోనే ఈ ఉద్యోగాన్ని సాధించడం జరిగిందన్నారు.

## తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఎస్ బి ఐ భవనాన్ని పరిశీలించిన

# ఎస్ బి ఐ చీఫ్ మేనేజర్ మధుబాబు

**తిరుమలాయపాలెం, డిసెంబర్ 5, ప్రజా జ్యోతి :**



తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఎస్బిఐ బ్రాంచ్ మంజూరు భవనాలను పరిశీలించిన ఎస్బిఐ చీఫ్ మేనేజర్ మధుబాబు. టీం మేనేజర్ ను కలిసి అభినందనలు తెలియజేసిన సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఎస్బిఐ బ్రాంచ్ కావాలని గత సుదీర్ఘకాలంగా అనేక పోరాటాలు నిర్వహించి పై అధికారులు ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రులు దృష్టికి తీసుకెళ్లి ఎస్బిఐ బ్రాంచ్ కావాలని సిపిఎం అఖిలపక్షం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించి ఈ యొక్క సమస్యను పై అధికారుల దృష్టి తీసుకోవడం జరిగింది అనేక పోరాటాల ఫలితంగా ఎస్బిఐ బ్రాంచి మంజూరు కావడం పట్ల సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను హర్షం వ్యక్తం చేశారు ఈ యొక్క బ్రాంచ్ పనులను జనవరిలోనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రసాద్, కే నాగేశ్వరరావు, వెంకటేష్, వీరారెడ్డి, పల్లి రమేష్, రాము, వెంకన్న, ముత్తయ్య తదితరులుపాల్గొన్నారు.

## బహుజన సేవాసమితి ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ



**తల్లాడ, డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి న్యూస్):**

బహుజన సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం సింగభూపాలెం గ్రామంలో బహుజన సేవా సమితి సభ్యులు మెట్టెల సైదుబాబు రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ ఆదేశాల మేరకు రోగులకు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సేవా సమితి ద్వారా అనేక పేదలకు సేవా కార్యక్రమాలు చేపట్టాలనే ఉద్దేశంతో వీటిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఏ డి ఏ, బి సరిత



**తిరుమలాయపాలెం, డిసెంబర్ 5, ప్రజా జ్యోతి :**

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం కూసుమంచి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు బి సరిత పరిశీలించారు తిరుమలాయపాలెం మండలంలోని వివిధ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి ప్రజల వద్ద నుంచి సమస్యలను తెలుసుకొని ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని రైతులకు తెలియజేశారు. జల్లేపల్లి, దమ్మాయిగూడెం, బీర్రోలు, రాజారాం గ్రామాల్లోని దాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు తదుపరి దమ్మాయిగూడెం, బీరోలు, రాజారం గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. గ్రౌండ్ బ్యాలెన్స్ స్టాక్ రిజిస్టర్ పి వో ఎస్ మిషన్ టాలీ కావాలని డీలర్లను ఆదేశించినారు ఎవరైతే చట్టానికి వ్యతిరేకంగా వ్యాపారం చేస్తారో వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు తదుపరి బీరోలు గ్రామంలో వరల్డ్ సాయిల్ హెల్త్ డే సందర్భంగా బీరోలు రైతు వేదికలో రైతులతో ముఖా ముఖిగా మాట్లాడి రైతులు రసాయనిక ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులను వాడి భూమి యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు అదేవిధంగా పంట అవశేషాలను కాల్చవద్దని కాల్చడం వలన భూమిలో ఉన్న సూక్ష్మజీవులు చనిపోవడం కాకుండా అవశేషాల్లో ఉన్న పోషకాలు, సేంద్రియ పదార్థం కాళీ బూడిదైపోయి భూమి యొక్క ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు అదేవిధంగా పచ్చిరొట్ట విత్తనాలు, వానపాముల ఎరువు, చెరువు మట్టి వివిధ సేంద్రియ పదార్థాలు వాడి భూమి యొక్క సారాన్ని పెంచి ముందు తరాలకు మంచి భూమి అందించవలసిందిగా కోరారు తదుపరి మట్టి నమూనాలు తీసే విధానాన్ని రైతులకు తెలియజేసినారు ఇట్టి కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సీతారామరెడ్డి, ఏ ఈ ఓ లు నవనీత, సౌమ్య, లంక రమేష్ లు, రైతులు పాల్గొన్నారు.